క్లుప్తంగా

రాఘవుడి సన్నిధిలో వై.సీతారామిరెడ్డి

మంత్రాలయం: టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.సీతారామిరెడ్డి గురువారం రాఘవేంద్రస్వామిని దర్శించుకున్నారు. మఠం ధార్మిక సహాయక అధికారి వ్యాసరాజాచార్ మఠం మర్యాదలతో ఆహ్వానం పలికారు. ముందుగా ఆయన గ్రామ దేవత మంచాలమ్మకు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. ఆయనతోపాటు నాయకులు రాఘవేంద్ర, వీరేష్, రామాంజనేయులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం



భవనాన్ని అప్పగిస్తున్న ఆర్‌డీటీ సిబ్బంది

మంత్రాలయం : మండలంలోని సూగూరు గ్రామంలో ఆర్‌డీటీ సంస్థ రూ.10 లక్షలతో నిర్మించిన భవనాన్ని గురువారం ఐసీడీఎస్ అధికారులకు అప్పగించారు. ఆర్డీటీ ఏరియా కో–ఆర్డినేటర్ కృష్ణయ్య, ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం సెంటర్ పరిధిలోని చిన్నారులకు అన్నప్రాసన, బాలింతలకు సీమంతం చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బాగ్యలక్ష్మి, నాగలక్ష్మి, ప్రమీలమ్మ, అంగన్‌వాడీ వర్కర్లు ద్రాక్షాయని, నరసమ్మ, జయలక్ష్మి, రాధమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

కోసిగి తహసీల్దార్‌గా నిత్యానందరాజు



సబ్‌కలెక్టర్ శివనారాయణ శర్మను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న తహసీల్దార్ నిత్యానందరాజు

కోసిగి: తహసీల్దార్‌గా నిత్యానందరాజు గురువారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆదోనిలో సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కార్యాలయం చేరుకుని బాధ్యతలు చేపట్టారు. ఆయనను డిప్యూటీ తహసీల్దార్ శశిశేఖర్ రావు, ఆర్ఐలు తిక్కస్వామి, శ్రీరాములు, సర్వేయర్ బసవరాజు, సీనియర్ అసిస్టెంట్ గోపాల్, వీఆర్వోలు బసవరాజు, బాలస్వామి, ఏసుదాసు, శ్రీనివాసులు, హనుమంతు.తదితరులు కలిసి ఆహ్వానం పలికారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కోసిగి రెవెన్యూ పరిధిలోని వివిధ అంశాలపై చర్చించారు.

ఆర్టీసీ డిపో ఎదుట రిటైర్డ్ ఉద్యోగి దీక్ష



దీక్షలో కూర్చున్న హయ్యత్‌దాదా

ఆదోని టౌన్: ఆదోని ఆర్టీసీ డిపో ఎదుట గురువారం రిటైర్డ్ ఉద్యోగి హయ్యత్ దాదా రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రిటైర్డ్ అయ్యి రెండు నెలలు గడిచినా బకాయిలు అందజేయని అధికారుల తీరును నిరసిస్తూ చేపట్టిన హయ్యత్ దాదా ఆర్టీసీ యూనియన్ల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా హయ్యత్‌దాదా మాట్లాడుతూ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పట్టించుకునే నాథుడేలేడని ఆరోపించారు. తనకు రావాల్సిన బకాయిల కోసం ఇంత ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బకాయిల చెల్లింపుపై డీఎం వ్యవహరిస్తున్న తీరు బాధాకరమన్నారు. ఇంతటి అన్యాయం ఎక్కడా లేదన్నారు. న్యాయం జరిగేంతవరకు దీక్ష కొనసాగిస్తానని హెచ్చరించారు.

మన చేతుల్లోనే ఆరోగ్యం

ఆదోని అర్బన్: మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. గురువారం ఏపీఎన్‌జీవోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ కార్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగులు పని ఒత్తిడిని ఇంటి వరకు తీసుకెళ్లకుండా మానసికంగా ఆరోగ్యాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఉషారాణి, కార్యదర్శి బజారప్ప, అసోసియేట్ ప్రెసిడెంట్ లక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున, జాయింట్ సెక్రటరీ మంజునాథ్, డిప్యూటీ తహసీల్దార్ వలి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సత్యవతి, డాక్టర్ షహనాజ్‌బేగం, డాక్టర్ మహేష్, డాక్టర్ హర్షిత పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

ఎమ్మిగనూరురూరల్: గురువారం సాయంత్రం వేర్వేరు చోట్ల జరిగిన ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలయ్యాయి. గుడేకల్ రోడ్డు వాటర్ ట్యాంక్ దగ్గర బైక్ అదుపు తప్పి కిందపడటంతో గుడేకల్ గ్రామానికి చెందిన రాముడు, సుబ్బయ్యకు గాయాలయ్యాయి.అలాగే కర్నూల్ రోడ్డులో పట్టణంలోకి వస్తున్న ఆటోకు బ్రేక్ ఫెయిల్ కావటంతో బోల్తా పడింది. ఆటో డ్రైవర్ వాహిద్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎంసీ ఎన్నికలు

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంతో పాటు మండలంలో ఉన్న 89 పాఠశాలల్లో గురువారం జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో 81 పాఠశాలల కమిటీలు ఏకగ్రీవమయ్యాయి.8 పాఠశాలల్లో ఏకాభిప్రాయం కుదరక వాయిదా వేసినట్లు ఎంఈఓలు అంజనేయులు, మధుసూదన్‌రాజు తెలిపారు. ఇందులో ఎర్రకోట హైస్కూల్, శిరాలదొడ్డి, రాళ్లదొడ్డి, బనవాసి, వెంకటగిరి,గార్లదిన్నె, పరమాన్ దొడ్డి, పట్టణంలోని వెంకటాపురం కాలనీ పాఠశాలలు ఉన్నాయి. స్థానిక ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాల కమిటీ ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకొనేలా అధికారులు చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. పట్టణంలోని ఓ హైస్కూల్ జరిగిన కమిటీ ఎన్నికల్లో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులను సమావేశ పరిచి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు చైర్మన్ పేరును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకటించారు. దీంతో ఓ విద్యార్థి తండ్రి లేచి ఏకగ్రీవం చేసినట్లు మీరు ప్రకటిస్తే సమావేశం ఎందుకు నిర్వహించారని ప్రశ్నించారు.

గోనెగండ్ల: పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 55 పాఠశాలల్లో 52 పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించామని ఎంఈఓలు రామాంజనేయులు, నీలకంఠ తెలిపారు. అలువాల ఎంపీపీఎస్ (ఎస్సీ) పాఠశాల, ఎర్రబాడులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ (మెయిన్) పాఠశాలలో కోరం లేనందున ఎన్నిక వాయిదా పడిందన్నారు. గోనెగండ్ల ఏపీ మోడల్ స్కూల్‌లో చైర్మన్‌గా గౌస్ మోదీన్, వైస్ చైర్మన్‌గా విమల, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చైర్మన్‌గా రాంపురం రంజాన్, వైస్ చైర్మన్‌గా జానకిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కనకవీడులో ఎన్నికలు వాయిదా

నందవరం : ప్రభుత్వం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో టీడీపీ మార్క్ చూపించింది. పాఠశాలల్లోనూ



ఎమ్మిగనూరు ఎంఎస్ బాలికల జెడ్పీ హైస్కూల్‌లో ఎన్నిక నిర్వహిస్తున్న దృశ్యం

రాజకీయం చేసింది. మండలంలో 44 పాఠశాలలకు కమిటీ ఎన్నికలు జరిగాయి. అందులో కనకవీడు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో కోరం ఉన్నా ఎన్నిక వాయిదా పడింది. కొందరు టీడీపీ నాయకులు అక్కడికి వచ్చి ఎన్నికకు అడ్డుపడ్డారు. తమకు కాకుండా ఇతరులకు మెజారిటీ రావడంతో ఎన్నిక వాయిదా వేయించారు. ఈ విషయంలో పాఠశాల హెచ్‌ఎం షరీఫ్ తీరును స్థానికులు తప్పుబట్టారు. అలాగే అదే గ్రామంలోని ఉన్నత పాఠశాలలోనూ ఎన్నిక వాయిదా పడింది. సీఐ విక్రమసింహ, ఎస్ఐ తిమ్మయ్య అక్కడ బందోబస్తు నిర్వహించారు.

కోసిగి: మండలంలోని 48 పాఠశాలలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఎంపికైన కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్, సభ్యులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సమావేశం నిర్వహించారు.

కౌతాళం: ఎస్ఎంసీ ఎన్నికలు గురువారం ప్రశాతంగా ముగిశాయి. మండలంలోని 40 పాఠశాలల్లో 39 ఎన్నికలు జరుగగా తోవి పాఠశాల ఎన్నిక వాయిద పడింది. 16జడ్పీ పాఠశాలకు, మూడు ప్రాథమికోన్నత పాఠశాలలకు ఎన్నికలు ప్రశాతం జరిగాయి. మండల ప్రత్యేక అధికారి కేవీఎస్ఎస్ ప్రసాద్, ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా, ఎంపీఓ , సర్పంచ్ పాల్‌దినకర్, ఉప సర్పంచ్ తిక్కయ్య పాల్గొన్నారు.

పెద్దకడబూరు : ఎంఈఓలు సువర్ణల సునీయం,



హోళ్విలో చేతులు ఎత్తి మద్దతు తెలుపుతున్న తల్లిదండ్రులు

రామమూర్తి ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఎస్ఎంసీ ఎన్నికల్లో టీడీపీ నాయకులు ఆధిపత్యం చెలాయించారు. మండలంలో మొత్తం 43 పాఠశాలలకు గాను34 పాఠశాలల్లో ఎన్నికలు జరిగాయి. హులికన్ని ప్రాథమిక పాఠశాల, హెచ్.మురవణి ఉన్నత, ప్రాథమిక, ఆదిఆంధ్ర పాఠశాలలు, కంబలదిన్ని ప్రాథమిక పాఠశాలలు 2, ఉన్నత పాఠశాల, గవిగట్టు ప్రాథమిక పాఠశాలతో పాటు ఉన్నత పాఠ



బాలుర పాఠశాలలో ప్రతిజ్ఞ చేయిస్తున్న హెచ్‌ఎం ఖలీల్ అహ్మద్

శాల మొత్తం 9 పాఠశాలల్లో ఎన్నికలు వాయిదా పడ్డాయి. గవిగట్టు, హెచ్.మురవణి, కంబలదిన్ని గ్రామాల్లో టీడీపీ, వైఎస్సార్‌సీపీ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీస్ సిబ్బంది పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గవిగట్టులో వైఎస్సార్‌సీపీ నాయకులు గాదిరెడ్డి ఆయన కుమారుడు నాగేష్‌పై టీడీపీ నాయకులు దాడి చేయడంతో వారికి స్వల్ప గాయాలయ్యాయి.

ప్రశాంతంగా ఎస్ఎంసీ ఎన్నికలు

ఆదోని సెంట్రల్: ప్రభుత్వ బడులలో నిర్వహించిన ఎస్ఎంసీ కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా సాగాయి. ఆదోని నియోజకవర్గంలో ప్రభుత్వ, ఎయిడెడ్, పురపాలక, గురుకుల పాఠశాలలు 130 ఉన్నాయి. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఐకమత్యంగా 123 పాఠశాలల్లో కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్‌లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మధ్య సఖ్యత లేక పోవడంతో 7 గ్రామాల్లో ఎస్ఎంసీ కమిటీ ఎన్నికలు వాయిదా పడ్డాయి. సంతేకుడ్లూరు గ్రామంలోని మెయిన్ ప్రైమరీ ప్రాథమిక పాఠశాల, అదే గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్నికలు వాయిదా పడ్డాయి. హానవాళు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సుల్తానాపురం ప్రాథమిక పాఠశాల, సలకలకొండ ప్రాథమిక పాఠశాల, కొత్తురు ప్రాథమిక పాఠశాల వాటిలో వాయిదా పడ్డాయి. పట్టణంలోని ఆర్ఆర్ లెబర్ కాలనీలోని పురపాలక ఉన్నత పాఠశాలలో జనసేన, టీడీపీ నాయకులు చైర్మన్‌గా మేమంటే మేము అంటూ పోటీ పడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వావాదం చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కపరచారు. ఏకాభిప్రాయం కుదరక పోవడంతో ఎన్నికలను వాయిదా వేశారు.

ఆదోని రూరల్: మండలంలోని పెద్దహరివాణం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతంగా జరిగాయి. సభ్యులు, చైర్మన్, వైస్ చైర్మన్‌లతో ప్రమాణస్వీకార చేయించామని హెచ్‌ఎం ఇందిరాదేవి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణమూర్తి, రామకృష్ణ, రామన్న, మంజుల, జూనియర్ అసిస్టెంట్ శివరాజ్‌కుమార్, గ్రామపెద్దలు బి.పి.బసవరాజు, సయ్యద్‌బాషా, నాగరాజు, నాగప్ప, సాంబయ్య, చిదానందప్ప, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



నెట్టెకల్లులో ఎన్నికైన కమిటీ సభ్యులతో ఉపాధ్యాయులు

ఎస్ఎంసీ ఎన్నికల్లో టీడీపీ అత్యుత్సాహం

- బూదూరులో యువకుడిపై దాడి

మంత్రాలయం : ప్రశాంతంగా జరగాల్సిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లోనూ టీడీపీ కూటమి అత్యుత్సాహం ప్రదర్శించింది. పాఠశాలల్లోనూ రాజకీయం చేసి ఎన్నికల వాతావరణంగా మార్చేసింది. ఉద్రిక్తతలకు దారి తీసేలా టీడీపీ వర్గాలు నడుచుకున్నాయి. గురువారం మండలంలోని బూదూరు గ్రామ ప్రాథమిక ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నికల్లో గొడవ చోటు చేసుకుంది. టీడీపీ వర్గీయులు ఎన్నికల్లో బాహాబాహీకి దిగారు. గ్రామానికి చెందిన ఇమ్మానుయేల్ కుమారుడు ఇంద్ర పై ఇటుకతో దాడి చేయడంతో తలకు గాయమైంది. చికిత్స నిమిత్తం బాధితుడిని ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ గోపీనాథ్ గ్రామానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గొడవ కారణంగా కమిటీ ఎన్నికను వాయిదా వేశారు. మండలంలో మొత్తం 48 పాఠశాలలకు గాను 43 పాఠశాలల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. బేధాభిప్రాయాలు, సరైన కోరం లేక 5 పాఠశాలల్లో ఎన్నికలు జరగలేదు.

అనుమతిలేని వెంచర్లలో కట్టడాల తొలగింపు

ఎమ్మిగనూరురూరల్: మండలంలోని గుడేకల్, కలుగొట్ల పంచాయతీల పరిధిలో కుడా అనుమతులు లేకుండా వేసిన వెంచర్లను గురువారం కుడా వైస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో హద్దులు, రోడ్లను తొలగించారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కర్నూల్ జిల్లాలో 53 మండలాలు కుడా పరిధిలోకి వస్తాయని చెప్పారు. పంచాయతీల్లో వెంచర్లు వేయాలంటే అన్ని అనుమతులు తీసుకోవాలని చెప్పారు. ఎమ్మిగనూరు మండలంలో 20 వెంచర్లు నిబంధనలకు విరుద్ధంగా వేశారని, అనుమనులు తీసుకోవాలని నోటీసులు ఇచ్చినా రియల్టర్లు స్పందించలేన్నారు. అందుకే కలుగొట్ల, గుడేకల్ పరిధిలో 5 వెంచర్లలో కాలువులు, ప్రహరీ, రోడ్లను జేసీబీతో తొలగించినట్లు చెప్పారు. రియల్టర్లు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లటంతో ఎమ్మెల్యే పిలిపిస్తే తాము అక్కడకి వెళ్లివచ్చామని తెలిపారు. వారం గడువు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరటంతో సరేనని చెప్పామని, వారం లోపు నోటీలసు తీసుకున్న వారు స్పందించకపోతే చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.



గుడేకల్ పంచాయతీ పరిధిలోని వెంచర్‌లో కాలువలను తొలగిస్తున్న దృశ్యం

వైభవంగా విగ్రహ, కలశ ప్రతిష్ఠోత్సవాలు



పూజల్లో పాల్గొన్న ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి

గోనెగండ్ల: మండలంలోని అలువాల గ్రామంలో దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్ఠ, అలాగే కాశీ వీరప్ప తాత ఆలయ కలశ ప్రతిష్ఠ వేడుకలు భక్తులు గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆయా దేవాలయాల్లో పూరోహితులు మహాయంత్ర ప్రతిష్ఠ, వేదయుక్తంగా ప్రత్యేక పూజలు చేపట్టారు.పూజ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గం సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ఎర్రకోట జగన్మోహన్ రెడ్డిని గ్రామ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆయా దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. వైస్ ఎంపీపీ వెంకట్రామి రెడ్డి, నాయకులు బందెనవాజ్, మునిస్వామి, దివాకర్ పాల్గొన్నారు.

రాజగోపుర నిర్మాణానికి రూ.లక్ష విరాళం

కౌతాళం: ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో చేపడుతున్న రాజగోపుర నిర్మాణానికి గురువారం భక్తులు విరాళాలు అందజేశారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్ మాట్లాడుతూ.. డోన్‌కు చెందిన ఉప్పరి వీరప్రసాద్, కుటుంబ సభ్యులు రూ.లక్ష అందజేసినట్లు తెలిపారు. దాతలకు ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలను చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలు, పూలమాల, స్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదం, బాండు, ఫొటో అందజేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



దాతకు బాండ్ అందజేస్తున్న దృశ్యం

అక్రమ మద్యం స్వాధీనం



పట్టుబడిన మద్యంతో సెబ్ పోలీసులు

కోసిగి: మండలంలోని పలు గ్రామాల్లో కర్నూలు డీటీఎఫ్ బృందం, కోసిగి సెబ్ పోలీసులతో కలిసి ముమ్మరంగా దాడులు నిర్వహించినట్లు కోసిగి సెబ్ సీఐ మహబూబ్ బాషా, డీటీఎఫ్ సీఐ నర్సానాయుడు తెలిపారు. గురువారం దాడులు నిర్వహించగా దేవరబెట్ట గ్రామం పరిసరాల్లో దుద్ది నాగరాజు అనే వ్యక్తి బైక్‌పై అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. ఆయన నుంచి 14 బాక్స్‌ల్లో 1,344 కర్ణాటక ఒరిజనల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కేసు నమోదు చేసి బైక్‌ను సీజ్ చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

ఎమ్మిగనూరురూరల్: సెబ్ సర్కిల్ పరిధిలోని మంత్రాలయం మండలం సూగూరు గ్రామ క్రాస్ దగ్గర అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నామని సెబ్ సీఐ భార్గవరెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక సెబ్ కార్యాలయం అవరణలో పట్టుబడిన మద్యంను మీడియాకు చూపించారు. ఆయన మాట్లాడుతూ సూగూరు సమీపంలోని వాహనాలు తనిఖీ చేస్తుండగా రచ్చుమర్రి గ్రామానికి చెందిన ఉరుకుందు బైక్‌ను తనిఖీ చేయగా 228 (90ఎంఎల్) ఒరిజినల్ చాయిస్ డిలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లు పట్టుబడినట్లు చెప్పారు. ఉరుకుందును అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారు. దాడుల్లో సెబ్ ఎస్ఐ సత్యనారాయణ, కర్నూల్ డీటీఎఫ్‌సీఐ నర్సానాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆదోని రూరల్: ఆదోని సెబ్ స్టేషన్ పరిధిలోని కౌతాళం మండలం రౌడూరు గ్రామం వద్ద మూకన్న నాలుగు బాక్సుల టెట్రా ప్యాకెట్లను తరలిస్తూ పట్టుబడినట్లు సెబ్ సీఐ విన్నీలత గురువారం తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని సరఫరా చేసినా అమ్మినా, నాటుసారా తయారు చేసినా, అమ్మినా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. దాడుల్లో డీటీఎఫ్ సీఐ నరసింహనాయుడు, ఎస్ఐ ఇస్మాయిల్, సిబ్బంది పాల్గొన్నారు.



పట్టుబడిన మద్యం, మోటార్ సైకిల్‌ను చూపుతున్న సెబ్ సీఐ విన్నీలత

ఖాదర్‌లింగస్వామి దర్గాకు తరలివచ్చిన భక్తులు

కౌతాళం: స్థానిక జగద్గురు ఖాదర్‌లింగ స్వామి దర్గాకు గురువారం భక్తులు తరలివచ్చి స్వామి సన్నిధిలో భక్తి శ్రద్ధలతో ఫాతెహాలను జరుపుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పిండి వంటలు వండి స్వామికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారుజామున ఐదు గంటలకు దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నపాషా చిష్టీ, పీఠాధిపతి ఖాదర్‌బాషా చిష్టీ స్వామి సమాధికి గంధం పూసి ప్రార్థనలు చేపట్టారు.

ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ

ఎమ్మిగనూరుటౌన్: వికసిత్ పేరుతో రైతులు, కార్మికులు, ప్రజలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మోసం చేస్తుందని సీఐటీయూ,ఐఎఫ్‌టీయూ నాయకులు గోవిందు, రాముడు, రాజు,హనుమంతు, ప్రసాద్ విమర్శించారు.గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశవ్యాప్తంగా శుక్రవారం నిర్వహించే సేవ్‌ఇండియా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వాల్మీకి అడుగుజాడల్లో నడుద్దాం



వాల్మీకి విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రదీప్ రెడ్డి

పెద్దకడబూరు : వాల్మీకి అడుగుజాడల్లో నడుద్దామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కల్లుకుంట గ్రామంలో వాల్మీకి కులస్తుల ఆధ్వర్యంలో స్థానిక గ్రామ చావిడి సమీపంలో ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి హాజరైన ప్రదీప్‌రెడ్డిని వాల్మీకులు పూలమాలతో సత్కరించారు. అనంతరం ప్రదీప్‌రెడ్డి వాల్మీకి విగ్రహానికి పూజలు చేశారు. మాజీ సర్పంచ్ ఈ.సత్యనారయణగౌడ్, నాయకులు నరసింగప్ప పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం తగదు

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలో పారిశుద్ధ్య పనుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహించడం తగదని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి హెచ్చరించారు. గురువారం పట్టణంలోని పాత ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రధాన డ్రైన్‌లో పూడిక తీత పనులను పరిశీలించారు. అలాగే ట్యాంక్‌బండ్ రోడ్డు,కమిటీ రోడ్డు సర్కిల్‌లో చేస్తున్న పనులను తనిఖీ చేశారు. మున్సిపల్ కార్యాలయ ఆర్ఓ బేబి,డీఈఈ మనోహర్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ఎమ్మిగనూరుటౌన్: స్థానిక ఎస్ఎస్ఎస్ జెడ్పీ హైస్కూల్‌లో గురువారం మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ 2 మధుసుదన్‌రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని వండి విద్యార్థులకు వడ్డించాలని ఏజెన్సీ నిర్వాహకులకు ఎంఈఓ సూచించారు. హెచ్‌ఎం,ఉపాధ్యాయులు ఉన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

కోసిగి: స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 55 ఏళ్ల వయస్సు ఉన్న ఓ అనాథ వ్యక్తి గురువారం సాయంత్రం మృతి చెందాడు. ఆయన కొద్ది కాలంగా కోసిగిలో భిక్షాటన చేసి జీవనం సాగించేవాడు. పాఠశాల ఆవరణలో మృతి ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు సర్పంచ్ అయ్యమ్మ, పంచాయతీ ఈఓ తిరుమలేశ్వర రెడ్డికి సమాచారమివ్వగా.. వారి సూచనల మేరకు పంచాయతీ కార్మికులతో శ్మశాన వాటికకు తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

ఆ పాఠశాలపై చర్యలు తీసుకోండి

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలో నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న గుడ్‌బేస్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఎంఈఓ– 2 మధుసుదన్‌రాజుకు సంఘాల నాయకులు నరసన్న ,రఘు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ సీబీఎస్ఈ సిలబస్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో ఫీజు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అందుకు సంబంధించిన రిసిప్ట్‌లను ఇవ్వడం లేదన్నారు. రాజు, రామాంజినేయులు,కృష్ణ, ఎల్లయ్య పాల్గొన్నారు.

భక్తులతో ఉరుకుంద కిటకిట





ప్రత్యేక అలంకరణలో ఈరన్నస్వామి, అన్వేటి మంటం నుంచి స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

కౌతాళం: శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా మొదటి గురువారం సందర్భంగా ఉరుకుంద ఈరన్న స్వామిని దర్శించుకోవడానికి బుధవారం రాత్రి నుంచే భక్తులు వేలాదిగా తరలిరావడంతో క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారు జామున స్వామికి సుప్రభాతసేవ, మహామంగళహారతి పూజల అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనంతో పాటు, శీఘ్ర, అతిశీఘ్ర, ఉచిత, వీఐపీ దర్శనాలు ఏర్పాటు చేశారు. భక్తులు క్షేత్ర ఆవరణలో వంటలు వండి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. కౌతాళం ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌ను మళ్లించడంతో భక్తులకు ఇబ్బందులు తప్పాయి.

జిల్లా కలెక్టర్, ఎస్పీని కలిసిన బుట్టారేణుక





జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ బిందుమాధవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బుట్టారేణుక

ఎమ్మిగనూరుటౌన్: జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ బిందు మాధవ్‌ను మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టారేణుక గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి, శాంతిభద్రతలు తదితర అంశాలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆమె వెంట భర్త బుట్టా శివనీలకంఠ ఉన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తిగా నిలిచింది

ఆదోని సెంట్రల్: క్విట్ ఇండియా ఉద్యమం దేశ సమగ్రత, ఐక్యతకు స్ఫూర్తిగా నిలిచిందని పదవీ విరమణ పొందిన అధ్యాపకులు రామక్రిష్ణయ్య తెలిపారు. గురువారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ మురళీ మోహన్ అధ్యక్షతన అధ్యాపకులు డాక్టర్ అయ్యప్ప ఆధ్వర్యములో సదస్సు జరిగింది. అనంతరం రామక్రిష్ణయ్యను సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ బాలస్వామి, అధ్యాపకులు రామకృష్ణ, మురళీమోహన్ పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత

ఆదోని టౌన్: ఆదోని పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం ఆర్ఆర్ లేబర్ కాలనీలో వరద నీటి కాలువ, 9వ వార్డు ఎన్‌జీవోస్ కాలనీ ఏరియాలో జరుగుతున్న పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. తాగునీటి సరఫరా, వీధిలైట్ల ఏర్పాటు తదితర విషయాలపై ప్రజలతో మాట్లాడి ఆరా తీశారు. లేబర్ కాలనీలో వరదనీటి కాలువలో జరుగుతున్న పూడికతీత పనులను కమిషనర్‌తోపాటు ఎంఈ చలపతి రావు, ఏఈలు రాజశేఖర్, కృపాకర్ పరిశీలించారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగతంతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని ఈ సందర్భంగా కమిషనర్ ప్రజలకు సూచించారు. సీజనల్ వ్యాధులను దూరం చేయాలంటే పరిశుభ్రత పాటించాలన్నారు.

పార్వతి మృతిపై విచారణ చేపట్టాలి

మంత్రాలయం : మండలంలోని రచ్చుమర్రి మోడల్ స్కూల్ హాస్టల్‌లో చోటుచేసుకున్న విద్యార్థిని పార్వతి మృతిపై వెంటనే విచారణ చేపట్టాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థులు రాస్తారోకో చేపట్టారు. ఆదోని–రాయచూరు రోడ్డుపై గంటపాటు బైఠాయించి ఆందోళనకు దిగారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రబాబు, జిల్లా అధ్యక్షుడు అఖండ మాట్లాడుతూ విద్యార్థిని మృతి చెంది నాలుగు రోజులు కావొస్తున్నా విచారణ ముందుకు సాగడం లేదని వాపోయారు. విద్యార్థిని మరణానికి కారకులైన వార్డెన్, ప్రిన్సిపాల్‌ను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. నరసింహారెడ్డి, కిరణ్, రాజు, లక్ష్మి, మమత, స్వప్న, రాధిక, ఆఫ్రిన్ పాల్గొన్నారు.



రోడ్డుపై బైఠాయించిన విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థులు

నివాళి

ఆదోని రూరల్: సీపీఐ సీనియర్ నాయకులు దివంగత కామ్రేడ్ బాలనాగన్న 13వ వర్ధంతిని గురువారం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలనాగన్న పోరాటాలను సీపీఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ పట్టణాధ్యక్షుడు భీమేష్, నాయకులు మదిరి యల్లప్ప, మరాఠీగేరి నాగరాజు, ఉసేని, శ్రీనివాసులు, షేక్షావలి, గోవిందు, హనుమంతు, జిల్లా సమితి సభ్యులు వీరేష్ ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు, ప్రధాన కార్యదర్శి బి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

పెద్దకడబూరు : మండలంలోని కల్లుకుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయం, శ్రీ యాదగిరప్పస్వామి శిలా విగ్రహం(లింగ), శిఖర కలశ ప్రతిష్ఠాపన వేడుకలు గురువారం వేడుకగా జరిగాయి. అర్చకులు ప్రాతఃకాల పూజ, దీక్షా హోమం, ఉదయం 11గంటలకు యంత్ర ప్రతిష్ఠ, లింగాల ప్రతిష్ఠ, కలశ ప్రతిష్ఠ గావించి కళాన్యాసం, నేత్రోన్మీలనం, పూర్ణాహుతి, కళశ ఉద్వాసనం, కంకణ విసర్జన, ఋత్విక‌సన్మానం వంటి కార్యక్రమాలు చేపట్టారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌రెడ్డి పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.



యాదగిరప్పస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన దృశ్యం